
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 293 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 9 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 293 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 7 September 2024 PAGES : 8 PRICE : 5/-

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- ఏపీలో భారీ వర్షాలు.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు..
- ఏపీలో భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు...
- ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉందన్నారు
- ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని
- భారీ, అతిభారీ వర్షాలు ఉండే ప్రాంతంలో తాగునీరు, ఆహారం, మెడికల్ క్యాంప్‌లను సిద్ధంగా ఉంచాలి
- ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణనష్టం లేకుండా చూసుకోవాలి
- అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు



**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మరోసారి వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సైతం హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఆయా జిల్లాల్లో పరిస్థితులపై జిల్లా కలెక్టర్లను, అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. జిల్లాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలను టెలికాన్ఫరెన్స్‌లో సీఎంకు వివరించారు కలెక్టర్లు. తమ తమ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను సీఎంకు వివరించారు కలెక్టర్లు. ఈ సందర్భంగా సీఎం సైతం కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. జిల్లాల్లో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆదివారం, సోమవారం కూడా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపిస్తోందని.. ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని - మిగతా3లో



## వరద నష్టంపై ప్రకటన చేసిన ఏపీ ప్రభుత్వం

- ఏపీలో గత కొన్నిరోజులుగా భారీ వర్షాలు, వరదలు
- 45 మంది చనిపోయారని వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం
- అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 35 మంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడి
- మొత్తం 6.44 లక్షల మందిపై వరద ప్రభావం పడినట్టు వివరణ



## వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

- పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండం
- పశ్చిమ వాయవ్య దిశగా పయనం
- రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం
- గత రాత్రి నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం
- ఇవాళ భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ

# ప్యాలస్ లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?

- మాజీ సీఎం జగన్ పై మండిపడ్డ మంత్రి లోకేశ్
- బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఫైర్
- సొంత డబ్బుతో మీరు కనీసం పులిహోర ప్యాకెట్ అందించారా?
- 74 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు సాయం చేస్తున్నారని వెల్లడి
- అలాంటి నాయకుడిపై విమర్శలు ఎలా చేస్తున్నారని నిలదీత



**విజయవాడ**

వరదల్లో చిక్కుకున్న ఆంధ్రులను ఆదుకోవడానికి ఓవైపు 74 ఏళ్ల వయసులోనూ సీఎం చంద్రబాబు కష్టపడుతుండగా.. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి మాత్రం తన ప్యాలస్ లో సేదతీరుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. సహాయక కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న నాయకుడిపై విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని నిలదీశారు. బురద రాజకీయానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ గా మారారని లోకేశ్ విమర్శించారు. ఇలాంటి రాజకీయాలు చేస్తూ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష - మిగతా3లో



## ఈడీ తనిఖీలు.. రూ. 6.5 కోట్ల విలువైన బంగారం పట్టివేత

- భారీ నగదు, పలు డాక్యుమెంట్లను సైతం ఈడీ అధికారుల స్వాధీనం
- ఢిల్లీ వేదికగా జరిగే తమ విచారణకు హాజరు కావాలని స్వప్నకు సమన్లు జారీ



## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన సీఎం చంద్రబాబు

- రాజ్ భవన్‌లో గవర్నర్‌తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వక భేటీ
- వరద పరిస్థితులు, సహాయక చర్యలపై వివరణ
- స్వయంగా పర్యవేక్షించడం పట్ల చంద్రబాబును అభినందించిన గవర్నర్

# కూటమి ప్రభుత్వంపై విషప్రచారం

- జగన్ సొంత డబ్బుతో ఒక పులిహోర ప్యాకెట్ కూడా ఇవ్వలేదు
- విజయవాడలో వరద పరిస్థితులపై హోంమంత్రి అనిత ప్రెస్ మీట్
- చంద్రబాబు ఇంటికి కూడా వెళ్లకుండా శ్రమిస్తున్నారు
- నిమ్మల బుడమేరు కట్టపైనే మూడ్రోజులు ఉన్నారని వివరణ
- జగన్ బెంగళూరులో కూర్చుని పులిహోర కబుర్లు చెబుతున్నారని విమర్శలు



**విజయవాడ**

విజయవాడలో వరద పరిస్థితులు, సహాయక చర్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు వినాయకచవితి పండుగ కూడా జరుపుకోకుండా క్షేత్రస్థాయిలో ఉంటూ శ్రమిస్తున్నారని అనిత పేర్కొన్నారు. వరద వచ్చినప్పటి నుంచి ఆయన విజయవాడ కలెక్టరేట్ లోనే ఉంటూ, ముంపు ప్రాంతాల బాధితులను పరామర్శిస్తూ, సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మూడ్రోజుల పాటు బుడమేరు వద్దే మకాం వేసి, నిద్ర కూడా లేకుండా, గండ్లు పూడ్చివేత పనులను పర్యవేక్షించారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఇంతగా పాటుపడుతుంటే, జగన్ తన పేటీఎం బ్యాచ్ ను దించి విషప్రచారం చేయిస్తున్నారని హోంమంత్రి అనిత మండిపడ్డారు. జగన్ తన సొంతడబ్బుతో కనీసం ఒక పులిహోర ప్యాకెట్ కూడా ఇవ్వలేదని, బెంగళూరులో కూర్చుని పులిహోర కబుర్లు మాత్రం చెబుతున్నారని విమర్శించారు. ఇక, విజయవాడలో ఇంకా - మిగతా3లో

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్లకు సూచించారు. ప్రాజెక్టుల్లోకి వచ్చే ఇన్ ఫ్లో.. ఔట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకుని సమర్థవంతంగా ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టాలన్నారు. కాలువలు, చెరువులు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా చూసుకోవాలన్నారు. భారీ, అతిభారీ వర్షాలు ఉండే ప్రాంతంలో తాగునీరు, ఆహారం, మెడికల్ క్యాంప్‌లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణనష్టం లేకుండా చూసుకోవాలన్నారు. ముందస్తు చర్యలతో ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చునని చెప్పారు. పంట నష్టం అంచనా, బాధితులకు ఆహారం సరఫరా, వరద పరిస్థితులను గమనించేందుకు డ్రోన్లు వినియోగించవచ్చునని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు నచ్చజెప్పి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పరిస్థితి తీవ్రతను బట్టి సహాయం కోసం సెంట్రల్ కంట్రోల్ టీమ్‌ను సంప్రదించాలన్నారు.
ఏజెన్సీలో భారీ వర్షాలు, వాగులు వంకల పరిస్థితిపై



అధికారులు నిరంతరం సమాచారం తెప్పించుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. ఎగువ ప్రాంతాల నుండి వరద వస్తే ఒక జిల్లా నుండి మరో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. వరద, భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్‌లు పంపించాలన్నారు. వాగులు, వంకలు దాటే సమయంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఆంక్షలు విధించాలని సూచించారు. వినాయకుని నిమజ్జనానికి కూడా వెళ్లి ప్రమాదం బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 2 వేల మందికి పైగా ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించి, ఆహారం అందిస్తున్నామని ఏలూరు జిల్లా కలెక్టర్ తెలిపారు. విజయనగరం జిల్లాలో నిన్న, నేడు భారీ వర్షాలున్నాయని, దానికి అనుగుణంగా రాకపోకలను బ్రిడ్జిలపై నియంత్రిస్తున్నామని, ప్రజలకు అవసరమైన సమాచారం ఇస్తున్నామన్న ఆ జిల్లా కలెక్టర్ చెప్పారు. నాగావళి, వంశధార నదులకు వరద పెరిగే అవకాశం ఉందన్న అంచనాలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని.. సీఎం సూచించారు. ఇక బాపట్ల జిల్లాలో పునరావాస కేంద్రాల్లో పెరుగుతున్న బాధితుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. '8 రోజులుగా విజయవాడలో వరద పరిస్థితులు, ప్రజల కష్టాలను, సహాయ చర్యలను మీరు చూస్తున్నారు.. దానికి తగ్గట్లుగా మీరు కూడా సిద్ధం చేసుకోవాలి. వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా స్థాయిలో తీసుకునే చర్యలకు అప్పటికప్పుడే నిధులు విడుదల చేస్తాం.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# వరద బాధితుల వైద్య సేవలపై మంత్రి సత్యకుమార్ ఆరా

**అమరావతి:** వరద బాధితులకు అందుతున్న వైద్య సేవలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరా తీశారు. వరద ముంపు ప్రాంతాలైన ప్రజాశక్తి నగర్ , ఎన్ఎస్సీ బోస్ రోడ్డులోని ఉచిత వైద్య శిబిరాలు, 104 సంచార వాహనాలను మంత్రి సత్యకుమార్ ఈరోజు(ఆదివారం) సందర్శించారు. క్యాంపుల్లోని వైద్యులకు మంత్రి సత్యకుమార్ కీలక సూచనలు చేశారు. స్థానికంగా ప్రజలను కలుసుకుని అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... కాచి చల్లార్చి వడబోసిన నీటినే బాధితులు తాగాలని సూచించారు. వైద్య శిబిరాలకు వచ్చిన వారికి అత్యవసర మందుల కిట్లను పంపిణీ చేశారు. గాయాలతో వైద్య శిబిరాలకు వచ్చే వారికి టీటీ ఇంజక్షన్?లను కూడా అందుబాటులోకి తేవాలని ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు జారీ



చేశారు. ఈ శిబిరాల ద్వారా అందుతున్న వైద్య సేవలపై బాధితులు సంతృప్తిని వ్యక్తం చేసినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలను మంత్రి సత్యకుమార్ పరిశీలించారు. తన సొంత నియోజకవర్గం ధర్మవరం నుంచి స్పందన ఆస్పత్రి ఎం.డీ డాక్టర్ బషీర్ తీసుకు వచ్చిన 3వేల దుప్పట్లను వరద బాధితులకు మంత్రి సత్యకుమార్ పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతగా పలు సంస్థల యాజమాన్యాలు బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.
ఏపీలో భారీ వర్షాల నేపథ్యంలో పెరుగుతున్న వరద దృష్ట్యా అధికార యంత్రాంగాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అప్రమత్తం చేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 3. 4 లక్షల క్యూసెక్కులు దాటి వరద నీరు ప్రవహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కి అధికారులు తెలిపారు.
లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సహాయక చర్యల్లో వేగం పెంచాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు.

# మంత్రి నిమ్మలను అభినందించిన సీఎం చంద్రబాబు

**అమరావతి:** భారీ వర్షాలకు బుడమేరు పొంగి విజయవాడ నగరాన్ని ముంచెత్తిన విషయం తెలిసిందే. బుడమేరుకు మూడు గండ్లు పడడంతో ఈ భారీ విపత్తు సంభవించింది. చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో నగర ప్రజలను వరదలు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. తినేందుకు తిండి దొరక్క, తాగేందుకు నీళ్లు లేక నానావస్థలు పడ్డారు. అయితే వరదల సమయంలో గండ్లు పూడ్చేందుకు ఏపీ జనవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేసిన కృషి అందరినీ ఆకట్టుకుంది. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సహా సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజల నుంచి ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**వర్షంలోనూ..**

వరదల కారణంగా బుడమేరుకు పడిన గండ్లు పూడ్చేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు దాదాపు 64గంటలపాటు నిద్ర లేకుండా పని చేశారు. బుడమేరు కట్టపైనే అధికారులు, సిబ్బందితో మకాం వేసి నిద్రాహారాలు మాని పని చేశారు. గండ్లు పూడ్చడమే లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన పనులు చేయించారు. సీఎం సహాయంతో రంగంలోకి దిగిన ఆర్మీ సిబ్బందికి సైతం సలహాలు, సూచనలు ఇస్తూ పనులు



ముమ్మరం చేయించారు. అనుకున్న సమయం కంటే ముందుగానే పనులు పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు. నిన్న(శనివారం) పూడ్చివేత పనులు పరిశీలించేందుకు వచ్చిన మంత్రి నారా లోకేశ్ సైతం ఆయన పడుతున్న కష్టాన్ని చూసి మెచ్చుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం మీరు చూపిస్తున్న నిబద్ధత అభినందనీయమని మంత్రిని కొనియాడారు. ఓ అర్ధరాత్రి సమయంలో భారీ వర్షం, గాలి వస్తున్నా గొడుకు పట్టుకుని మరీ వర్షంలోనే నిమ్మల పని చేయించారు. దీనికి సంబంధించిన వీడియోలో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా [illegible] పలువురు [illegible] నిమ్మలను అభినందించారు.

గుడ్ జాబ్ నిమ్మల..

[illegible] పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి [illegible]బాబును మంత్రి నిమ్మల రామానాయుడు కలిశారు. ఈ సందర్భంగా పనులు జరిగిన తీరును ఆయనకు వివరించారు. మూడు గండ్లు పూర్తి వేశామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. దీంతో గుడ్ జాబ్ రామానాయుడు అంటూ ముఖ్యమంత్రి ఆయణ్ని అభినందించారు. అధికారులు మంత్రుల సమావేశంలో నిమ్మలను కొనియాడారు. 64గంటలు నిద్రపోకుండా పనులు చేయించడంపై హర్షం వ్యక్తం చేశారు. బుడమేరు గండ్లు పూడిక పనుల్లో పాల్గొన్న ఇరిగేషన్ అధికారులకు సైతం సీఎం అభినందించారు. అలాగే ప్రస్తుతం బుడమేరు వద్ద పరిస్థితి ఎలా ఉందని, గట్టు ఎత్తు ఎంత పెంచారని మంత్రిని సీఎం అడిగి తెలుసుకున్నారు. గట్టు ఎత్తు పూర్తిస్థాయిలో పెంచి, మరోసారి తెగిపోకుండా బలోపేతం చేయాలని అధికారులు, మంత్రికి చంద్రబాబు సూచించారు. మరో రెండ్రోజులపాటు మరింత వరద వచ్చే అవకాశం ఉందని అలెర్ట్‌గా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.


## వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని, రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఒడిశాలోని పూరీ, పశ్చిమ బెంగాల్ లోని దిఘా మధ్య ఇది తీరం దాటొచ్చని ఐఎండీ అంచనా వేసింది. కాగా, వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని... నేడు అల్లూరి సీతారామరాజు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వివరించింది. విశాఖ, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఇప్పుడు భారీ వర్ష సూచనతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

# జేసీకి ఏమైంది..? మరీ ఇలా అయిపోయారేంటి?

**అనంతపురం, సెప్టెంబర్ 08:** తెలుగురాష్ట్రాల రాజకీయాల్లో ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని వ్యక్తి జేసీ దివాకర్ రెడ్డి. అనంతపురం అడ్డగా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్‌తో తనదైన శైలిలో రాజకీయాలు నడిపిన వ్యక్తి. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికార పక్షంలో ఉన్నా.. ముక్కుసూటిగా, మనసులో ఏమనిపిస్తే అది నిర్మొహమాటంగా చెప్పేస్తారు. ప్రభుత్వం తమది ఉన్నా సరే.. ఆయన చెప్పాలనుకున్నది సూటిగా, సుత్తి లేకుండా చెప్పేస్తారు. ఆయన కామెంట్స్ కారణంగా కొన్నిసార్లు ప్రభుత్వాలే ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతిమాట తూటాల్లా పేలుతాయి. అలాంటి జేసీ దివాకర్ రెడ్డి.. గత కొన్నాళ్లుగా మీడియా ముందుకే రావడం లేదు. అయితే, తాజాగా జేసీ దివాకర్ రెడ్డి ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోను చూసిన ప్రజలు.. జేసీకి ఏమైంది? అసలు ఈయన జేసీ దివాకర్ రెడ్డేనా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. 2014లో టీడీపీ తరపున అనంతపురం ఎంపీగా పోటీ చేసి గెలిచిన దివాకర్ రెడ్డి.. 2019 ఎన్నిలకల్లో తన కొడుకు జేసీ పవన్ రెడ్డిని ఎంపీగా బరిలోకి దింపారు. ఆ ఎన్నికల్లో పవన్ ఓడిపోగా.. 2024లో మళ్లీ పవన్ రెడ్డే నిలిచాడు. ఈసారి భారీ మెజార్టీతో పవన్ రెడ్డి విజయం సాధించారు. ఇదంతా ఓకే గానీ.. గత ఏడాది నుంచి జేసీ దివాకర్ రెడ్డి పొలిటికల్ కామెంట్స్ పెద్దగా వినిపించడం లేదు. కనీసం ఆయన కూడా కనిపించడం లేదు. అయితే, తాజాగా జేసీ దివాకర్ రెడ్డి ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అది చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. జేసీ ఏంటీ ఇలా అయిపోయారు? అని ఆశ్చర్యపోతున్నారు. వైరల్ అవుతున్న ఫోటోలో జేసీ పవన్ రెడ్డితో పాటు.. దివాకర్ రెడ్డి



కూడా ఉన్నారు. ఈ ఫోటోలో కనీసం గుర్తు పట్టరాకుండా ఉన్నారు దివాకర్ రెడ్డి. పవన్ రెడ్డి పట్టుకోగా.. దివాకర్ రెడ్డి నిల్చుని ఉన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా ఆ ఫోటో కనిపిస్తోంది. చాలా బక్కచిక్కిపోయి.. నీరసంగా కనిపిస్తున్నారు. ఈ ఫోటోలో ఉన్నది నిజంగా జేసీ దివాకర్ రెడ్డేనా? అని నెటిజన్లు సందేహం వ్యక్తం చేశారు. జేసీ దివాకర్ రెడ్డి అంటే.. ఆయన మాటలోని గాంభీర్యం, ఠీవీగా నిల్చునే ఆయన ఆహార్యం.. ఎమైపోయాయి? ఏమైంది ఆయనకు? అని కామెంట్స్ బాక్స్‌లో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన సీఎం చంద్రబాబు

ఏపీ సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఈ మర్యాదపూర్వక భేటీలో... సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వరద పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను గవర్నర్ కు వివరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగా శ్రమించిందని, రాత్రింబవళ్లు నిరంతరం పనిచేసి భారీ స్థాయిలో సహాయ, పునరావాస చర్యలు చేపట్టినట్టు గవర్నర్ కు తెలియజేశారు. దీనిపై గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పందిస్తూ... వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను స్వయంగా సీఎం చంద్రబాబు పర్యవేక్షించడాన్ని అభినందించారు.

## వరద నష్టంపై ప్రకటన చేసిన ఏపీ ప్రభుత్వం



ఏపీలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది. వరదల కారణంగా 45 మంది చనిపోయారని ఆ ప్రకటనలో వెల్లడించింది. ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే 35 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపింది. గుంటూరు జిల్లాలో ఏడుగురు, ఏలూరు జిల్లాలో ఇద్దరు, పల్నాడు జిల్లాలో ఒకరు మరణించినట్టు వివరించింది. ఇక, రాష్ట్రవ్యాప్తంగా 6.44 లక్షల మందిపై వరద ప్రభావం పడినట్టు వెల్లడించింది. 246 పునరావాస శిబిరాల్లో 49 వేల మంది వరద బాధితులు ఆశ్రయం పొందుతున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొంది. వరదల కారణంగా 3,913 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని, 20 జిల్లాల్లో 1.81 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్టు ప్రభుత్వం పేర్కొంది. 12 జిల్లాల్లో 19 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్టు వెల్లడించింది.

## కూటమి ప్రభుత్వంపై విషప్రచారం

-మొదటిపేజీ తరువాయి

కొన్ని చోట్ల నీరు నిలిచే ఉందని వెల్లడించారు. వరద ముంపు బాధితులకు ఆహారం, నీరు సరఫరా చేస్తున్నామని... ఉదయం వేళల్లో టిఫిన్లు, మంచినీరు, పాల ప్యాకెట్లు అందించామని అనిత వివరించారు. ల నగరంలోని ముంపు కాలనీల్లో 170 వాటర్ ట్యాంకులు తిరుగుతున్నాయని, వాటర్ ట్యాంకులు రోజూ వందల ట్రిప్పులు తిరుగుతున్నాయని తెలిపారు. అగ్నిమాపక దళం సాయంతో ఇప్పటివరకు 27 వేలకు పైగా ఇళ్లలో బురదను తొలగించినట్టు అనిత పేర్కొన్నారు. డ్రోన్లతో ఆహారం సరఫరాతో పాటు, క్లోరినేషన్ ప్రక్రియ కూడా చేపట్టామని వెల్లడించారు. కేవలం డ్రోన్ల సాయంతోనే లక్షకు పైగా ఆహార ప్యాకెట్లను బాధితుల వద్దకు చేర్చామని స్పష్టం చేశారు. వినాయకచవితి మండపాలకు ఎలాంటి చలానాలు విధించలేదని వెల్లడించారు. మండపాలకు డబ్బులు వసూలు చేసే జీవో తీసుకువచ్చింది జగన్ ప్రభుత్వమేనని అనిత ఆరోపించారు. సీఎం చంద్రబాబుకు ఈ విషయం తెలియగానే, ఒక్క రూపాయి కూడా వసూలు చేయవద్దని స్పష్టం చేశారని వెల్లడించారు.

## ఆ మూడు బోట్లు వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కు చెందినవి: టీడీపీ

**ఇటీవల కృష్ణా నదికి భారీ వరద**
**ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొన్న బోట్లు**
**విజయవాడ వన్ టౌన్ లో కేసు నమోదు**



కృష్ణా నది వరదకు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజి వద్ద గేట్లను బలంగా ఢీకొట్టిన బోట్లు నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. ఈ బోట్లు ఒకే రంగును కలిగి ఉండడం, ఒకే సమయంలో గేట్లను ఢీకొట్టడంపై అనుమానాలు ఉన్నాయంటూ సీఎం చంద్రబాబు సహా టీడీపీ నేతలందరూ మొదటి నుంచీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు మేరకు దీనిపై విజయవాడ వన్ టౌన్ పీఎస్ లో కేసు కూడా నమోదైంది. ఈ బోట్లు ఎవరివి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు షురూ చేశారు. ఈ నేపథ్యంలో, టీడీపీ తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర అంశాలు వెల్లడించింది. ప్రకాశం బ్యారేజిని కూల్చి విజయవాడను జలసమాధి చేయడానికి జగన్ రెడ్డి పన్నిన భారీ కుట్ర బట్టబయలైందని పేర్కొంది. ఆ బోట్లు... జగన్ నమ్మినబంటు, వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కి చెందినవని వెల్లడించింది. మూడు బోట్లను ఒకదానికి ఒకటి కట్టేసి, మూడింటిని కలిపి ఒకేసారి ప్రకాశం బ్యారేజి మీదకు వదిలారని ఆరోపించింది. సరిగ్గా... బ్యారేజికి 12 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్న సమయంలోనే ఇలా చేసి బ్యారేజిని కూల్చేయాలని జగన్ క్రిమినల్ ప్లాన్ వేశాడని టీడీపీ తన ట్వీట్ లో వివరించింది. అదృష్టవశాత్తు బ్యారేజికి ఎక్కువ నష్టం జరగలేదని పేర్కొంది. అయితే, పోలీసులు విచారణ మొదలుపెట్టడంతో వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ పారిపోయాడని వెల్లడించింది. దీనిపై విచారణ కొనసాగుతోందని స్పష్టం చేసింది.

## ప్యాలస్‌లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?

-మొదటిపేజీ తరువాయి

హోదా అందుకునే హుందాతనం మీకుందా జగన్ అని సూటిగా ప్రశ్నించారు. పాస్ పోర్ట్ సమస్య లేకుంటే జగన్ ఎప్పుడో లండన్ ఎగిరిపోయే వారని అన్నారు. విపత్తులతో ఇబ్బందిపడుతున్న జనాలకు ఏనాడైనా సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ పంచిన చరిత్ర ఉందా అని జగన్ ను లోకేశ్ నిలదీశారు. జగన్ సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందేనన్నారు. అప్పట్లో బుడమేరు ఆధునికీకరణకు చంద్రబాబు రూ.464 కోట్లు కేటాయించారని, పనులు కూడా ప్రారంభించారని లోకేశ్ గుర్తుచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆ పనులను నిలిపివేశారని, ప్రస్తుత వరదలకు కారణమయ్యారని మండిపడ్డారు. ఆధునికీకరణ, మరమ్మతు పనులను జగన్ ఆపేయగా.. ఆయన పార్టీ నేతలు దాదాపు 600 ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పారు. బుడమేరుకు 2022 లోనే గండి పడినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ గాలికి వదిలేశారని ఆరోపించారు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారని చెప్పారు. బుడమేరు పొంగడానికి కారణం జగనేనని, ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని ఆరోపించారు. జగన్ పాలనా వైఫల్యాలు నేడు జనాలను కష్టాల్లోకి నెట్టాయని వివరించారు. సమస్యలన్నీ అధిగమిస్తామని, వరద బాధితులు అందరికీ సాయం అందించే వరకూ టీడీపీ ప్రభుత్వ యంత్రాంగం విశ్రమించబోదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## విజయవాడ వరద బాధితులకు మాజీమంత్రి శిద్దా రూ.50 లక్షలు విరాళం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజయవాడ వరద భాదితుల సహాయార్థం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు (తరువాయి 4లో...)

# జిల్లా వ్యాప్తంగా మీ కోసం కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)
ప్రతి సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే " మీకోసం " కార్యక్రమాన్ని ఈ నెల తొమ్మిదవ తేదీ సోమవారం నాడు తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ప్రకటించారు. వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది విజయవాడ వెళ్లారని, ఈ నేపథ్యంలో " మీకోసం " కార్యక్రమాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, దూర ప్రాంతాల నుంచి ఎవరూ ఒంగోలు రావద్దని కలెక్టర్ సూచించారు.



# నిమజ్జనాలు జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత**
**నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అపశ్రుతులు, అవాంతరాలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**
**ప్రశాంత వాతావరణంలో సురక్షిత వినాయక నిమజ్జనంకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**
**ఎవరైనా నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 8)
వినాయక చవితి ఉత్సవాల అనంతరం విగ్రహా నిమజ్జనాల దృష్ట్యా జిల్లాలో నిమజ్జనాలు అధికంగా జరిగే కొత్తపట్నం తీర ప్రాంతాలను ఆదివారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీసు అధికారులతో కలిసి సందర్శించి అక్కడ చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సజావుగా సాగిపోయేందుకు వీలుగా తీరంలోని పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియచేసారు.
విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు, అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు 4

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా షేక్ సైదా నియామకం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)
ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పొదిలి పట్టణానికి చెందిన షేక్ సైదాను నియమిస్తూ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ జాబితాను ఆదివారం విడుదల చేశారు. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తూ పార్టీ కష్టకాలంలో వెన్నుదన్నుగా నిలిచి పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ముందుండి నిర్వహించిన షేక్ సైదాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకం పట్ల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధు వర్గం అలాగే వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో మార్కాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా సైదా పోటీ చేశారు. 2010వ. ఆ సంవత్సరంలో కాంగ్రెస్ లో చేరిన సైదా పార్టీలో జిల్లా అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా, గత కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలు బాధ్యతలు నిర్వహించి రాష్ట్రంలో ,జిల్లాలో పార్టీ పురోభివృద్ధికి విశేష కృషి చేశారు. మార్కాపురం జిల్లా సాధన కోసం అన్ని రాజకీయ పక్షాలను, ప్రజా సంఘాలను ఏకం చేసి మార్కాపురం కేంద్రంగా మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దర్శి, కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కలిపి పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయాలని దాదాపు 65 రోజులు పాటు మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ గా ఉండి జిల్లా వ్యాప్తంగా పర్యటించి పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహించిన ఘనత సైదా కే దక్కుతుంది.విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి గత మూడు దశాబ్దాలుగా ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్న వ్యక్తి షేక్ సైదా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 200-2003 వరకు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్గా పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి మైనార్టీల సంక్షేమానికి అభివృద్ధికి విశేషంగా సేవలు అందించిన ఏకైక మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి షేక్ సైదా, తన హయాంలో "దుకాణ్ అవుర్ మక్కాను పథకం" ద్వారా పేద ముస్లిం మైనార్టీ వర్గాలకు షాపులు, ఇల్లు నిర్మాణం కొరకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందించి వారి జీవన విధానం మెరుగుపరిచేందుకు విశేషంగా కృషి చేశారు. 1994 తన రాజకీయ ప్రవేశం తెలుగుదేశం ద్వారా ప్రారంభించి మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి అనేక పార్టీ మరియు అధికార పదవులు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఏకైక మైనార్టీ నాయకుడు షేక్ సైదా. రాజకీయంగా వచ్చిన కొన్ని మార్పులు కారణంగా 2008లో తెలుగుదేశం పార్టీని వీడి ప్రజారాజ్యంలో చేరి జిల్లాలో పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థుల విజయానికి ఎంతగానో కృషి చేశారు. ప్రజారాజ్యం కాంగ్రెస్ పార్టీలో విలీనం కావడంతో ఆనాటి నుండి అనేక పార్టీల నుంచి ఆహ్వానాలు అందినప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే గత 15 సంవత్సరాలుగా జిల్లాలో పార్టీ పురోభివృద్ధికి నిరంతరంగా శ్రమిస్తున్న శ్రామికుడు షేక్ సైదా. 2024 సార్వత్రిక ఎన్నికలలో మార్కాపురం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మొదటి జాబితాలోనే తన పేరుని ప్రకటించి పిసిసి చీఫ్ శ్రీమతి షర్మిలారెడ్డి చేతుల మీదుగా బి ఫాం అందుకుని నామినేషన్ వేసిన పిదప కొన్ని రాజకీయ చేర్పులు, మార్పులు వల్ల తాను పోటీ చేయలేకపోయినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి షేక్ సైదా అందువల్లనే పిసిసి చీఫ్ శ్రీమతి షర్మిలారెడ్డి ప్రకాశం జిల్లా రాజకీయాలను అవగాహన చేసుకుని ప్రస్తుత కాలంలో కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా నడపాలంటే ! షేక్ సైదా ఒకరికే !సాధ్యమని భావించి ఇప్పటివరకు డిసిసి అధ్యక్షులుగా కొనసాగిన ఈద సుధాకర్ రెడ్డిని తొలగించి షేక్ సైదాను నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా (తరువాయి 4లో...)

# నెల్లూరు రూరల్‌లో వైసీపీ ఖాళీ?

## మేయర్ పదవి కోసం కోటంరెడ్డి పట్టుబట్టే అవకాశం?

## ఇప్పటికే మెజార్టీ కార్పొరేటర్లు టీడీపీలో చేరిక

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. మూడు నెలలకు ముందు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండేది. ప్రస్తుత రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రూరల్ ఎమ్మెల్యేగా అప్పట్లో ఆ పార్టీలో గెలిచారు. రాజకీయ సమీకరణలో భాగంగా ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుతం తిరిగి నెల్లూరు రూరల్ కి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు కొనసాగుతున్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉండేటప్పుడు కార్పొరేటర్ మొత్తం వైఎస్ఆర్సిపి పార్టీ టికెట్పై గెలుపొందారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపికి ఒక కార్పొరేటర్ కూడా తగ్గలేదు. మేయర్ పదవి కూడా వైఎస్ఆర్సిపి కైవసం చేసుకున్నది. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అనుచరాలైన స్రవంతిని మేయర్ గా చేశారు. ఇప్పుడు ఆమె కొనసాగుతున్నారు. ఇటీవల నెల్లూరు నగరపాలక సంస్థలు ఐఏఎస్ అధికారుల సంతకాలతో ఫోర్జరీ ఆ కేసు లో మేయర్ భర్త, మేయర్ కు సంబంధం ఉన్నట్లు కేసులు నమోదు అయ్యాయి. దీంతో ఇప్పటికి మేయర్ భర్త పరారీలో ఉన్నాడు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉండడం, నగరపాలక సంస్థలు ఆవు కథల జరగటం, రూరల్ కార్పొరేటర్ అంతా కోటంరెడ్డి. శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి. గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరటం రాజకీయ నాయకు లో ముఖ్యంగా నెల్లూరు పట్టణంలో పెద్ద చర్చ జరుగుతుంది. అవినీతిలో కూరుకుపోయిన కార్పొరేటర్ల తప్ప మిగతా కార్పొరేటర్ అందరికీ తెలుగుదేశం పార్టీ రూరల్ పరిధిలో పార్టీలో చేరేందుకు గేట్లు తెరిచింది. ఏది ఏమైనా నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పదవిని త్వరలో తెలుగుదేశం పార్టీ చేజిక్కించుకునే అవకాశాలు మెండుగానే ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ వేచి చూడాల్సిందే మరి.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా షేక్ సైదా నియామకం

నియమించడం జరిగింది. అవినీతి అక్రమాలకు, భూకబ్జాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ తరపున పోరాడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 32 మంది రెవిన్యూ వివిధ శాఖల అధికారులను సస్పెండ్ చేయించిన ఘనత సైదా కే దక్కుతుంది. వెలుగొండ ప్రాజెక్ట్ సత్వరం పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ సైదా ఆధ్వర్యంలో మార్కాపూర్ కేంద్రంగా ఉద్యమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే మార్కాపూర్ నియోజకవర్గంలో పాటు జిల్లాలో ఏ కార్యక్రమం జరిగిన తన వంతు బాధ్యతగా పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా నిర్వహిస్తూ రాష్ట్రస్థాయి నేతల అభిమానాన్ని చురగొన్న వ్యక్తి షేక్ సైదా. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన షేక్ సైదా ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో భరోసాతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే , లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్, ఏపీసీసీ చీఫ్ శ్రీమతి షర్మిలా రెడ్డి గారు సిడబ్ల్యుసి సభ్యులు రాష్ట్ర ముఖ్య నాయకులు అందరికీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నాయకత్వంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించి 2029 ఎన్నికలలో అటు రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, అలాగే వైసిపి పార్టీ మునిగిపోయే పడవ లాంటిదని వైసీపీలో ఉన్న నాయకులంతా తమ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్లో చేరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# విజయవాడ వరద బాధితులకు మాజీమంత్రి శిద్దా రూ.50 లక్షలు విరాళం



రూ.50 లక్షల చెక్కును ఆదివారం విజయవాడలో ముఖ్యమంత్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్య ప్రకాశరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవాడ వరద భాదితులకు అండగా సిఎం సహాయ నిధికి రూ.50 లక్షల విరాళం అందచేసిన శిద్దా రాఘవరావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్య ప్రకాశరావులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.

# నిమజ్జనాలు జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







చేసేలా చూడాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, నిమజ్జన సమయంలో భక్తులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా, చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా చూడాలని, నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు మొదలైనవి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. గజ ఈతగాళ్ల కు జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన టీ షర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియకు పోలీసు శాఖపరంగా అన్ని భద్రత, బందోబస్త్ చర్యలు తీసుకున్నామని, భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులతో పాటు మెరైన్ పోలీసులను సేవలందిస్తారని, గజ ఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామని, నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించుకున్న విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి, అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఏఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, మెరైన్ ఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

# ఎస్ఐ వి వేమనను కలిసిన జనసేన నాయకులు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 8)
పొదిలి ఎస్ఐ వి వేమనను పొదిలి మండల జనసేన అధ్యక్షుడు పేరూ శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ ఐ శైలజ, అంజయ్య, లక్ష్మి నరసింహ, దుబాయ్ శ్రీనులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూల బొకే అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

# ఎంపీడీవో తాతపూడి సుకుమార్‌ని పరామర్శించిన ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు మాదిగ



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 8)
మండలానికి చెందిన ఎంపీడీవో తాతపూడి సుకుమార్ ఈ మధ్యకాలంలో కంటి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి పొందుతున్న తన గృహమునకు పరామర్శించడానికి పోయిన మాదిగ ఉద్యోగుల సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు మాదిగ, ప్రకాశం జిల్లా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజాక్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మర్రి మోషే,కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు ముప్పవరపు ప్రేమ్ కుమార్ మాదిగ, ఎంఈఎఫ్ కనిగిరి నియోజకవర్గ నాయకులు లక్కి పోగు ఆంటోనీ మాదిగ, కొక్కిలిగడ్డ ప్రభాకర్‌రావు, మంచాల శ్రీనివాసరావు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గౌడ పేరు విజయకుమార్ మొదలైన ఎంఈఎఫ్ నాయకులు తనను పరామర్శించటం జరిగింది. వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ అనుబంధ సంఘాలకు తాను ఎనలేని సేవ చేసినారని ఆయన ఆరోగ్యం త్వరలో కోలుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ తరపున ఆ దేవునికి ప్రార్థిస్తున్నాం అని వారన్నారు.

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని సత్కరించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 8)
ఆదివారం గిద్దలూరు పట్టణంలోని సీతారామ కళ్యాణ మండపంలో గిద్దలూరు కొమరోలు రాచర్ల మండలాల ఉద్యోగ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి ఏర్పాటు చేసిన అభినందన సభలో, కొమరోలు మండలం లోని అల్లినగరం శ్రీ మనమనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా దాసరి గురుస్వామిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురుస్వామిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ అల్లి నగరం ఉన్నత పాఠశాలను సర్వాంగ సుందరంగా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఏర్పాటు చేయడమే కాక, గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బాలీ శ్వరయ్య, కొమరోలు గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారులు కె.వెంకటేశ్వర్లు, జింక వెంకటేశ్వర్లు, బొర్రా వెంకట రత్నం, కొమరోలు మండల యు టి ఎఫ్ నాయకులు వెంకటకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, సురేంద్ర, వెంకటేశ్వరరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బొబ్బడి పాండు తదితరులు పాల్గొని అభినందించారు.

# ఏపీ జూనియర్ పురుషుల హాకీ జట్టు

## మేనేజర్‌గా తిరుమలశెట్టి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, సెప్టెంబర్ 8)
మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఈటిగా పనిచేస్తున్న తిరుమలశెట్టి రవికుమార్‌ను ఏపీ జూనియర్ పురుషుల హాకీ జట్టు మేనేజర్‌గా నియమితులయ్యారు, ఈ మేరకు హాకీ ఆంధ్రప్రదేశ్ ఓ ప్రకటనలో తెలిపారు, ఈనెల 9వ తేదీ నుండి 19వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో నిర్వహించే 14వ హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు రవికుమార్ మేనేజర్ గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా హాకీ ప్రకాశం కార్యదర్శి ఏ. సుందర రామిరెడ్డి మరియు అసోసియేషన్ సభ్యులు పి.రవి వై. మాధవరావు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ ఆర్కిటెక్ ఎం. నిరంజన్ రెడ్డి అధ్యక్షులు చాణిక్యరాజు కార్యదర్శి హర్షవర్ధన్, ట్రెజరర్ పీటర్ థామస్, హాకీ ప్రకాశం కార్యదర్శి సుందరరామిరెడ్డి లకు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కొండ్రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 25 వ డివిజన్ బుజబుజ నెల్లూరులో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాన్ని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. వినాయక చవితి సందర్భంగా ఏపీలగుంట మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొని భోజనాలు వడ్డించారు. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ వైసిపి ఇన్చార్జి షేక్ నవాబ్ జాన్, మాజీ ఎంపీటీసీ షేక్ ఖాదర్ బాషా, జహీద్, పొడమేకల శ్రీహరి, కృష్ణం రాజు, వసంత, లావణ్య, మాధవి, శ్రవణ్, బదుల్ల, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# అందరం ఒక్కతాటిపై ముందుకు సాగుదాం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
23వ డివిజన్ వైసీపీ నాయకులు 90 శాతం తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక నాయకులు వ్యతిరేకించే వాళ్ళను చేర్చుకునే ప్రశ్నేలేదన్నారు. మా మాటలు నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత మాదని టీడీపీ నాయకులు అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట (ఒరిస్సా) శ్రీనివాసులు రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాతపాటి పుల్లా రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంకా అనేకమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు నేరుగా కొంతమంది, ఫోన్ ల ద్వారా కొంతమంది అడుగుతున్నారు. స్థానిక నాయకులతో మాట్లాడి వారి చేరికలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కష్టకాలంలో ఎవరైతే తెలుగుదేశం పార్టీకి పనిచేశారో వారి ఆకాంక్షలకు, గౌరవం తగ్గకుండా తీసుకునే బాధ్యత నాదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నా మాట నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్ల, నాయకుల, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత నాదని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు 26 డివిజన్ల కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్ లు, 12 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ ఏవిధంగా గెలిచామో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 26 మంది కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్ లు, 12 మంది ఎంపీటీసీలు, 1 జడ్పీటీసీ గెలిచి, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారికి కానుకగా అందిస్తామని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మేకల మధు, పామూరు సుధాకర్ రెడ్డి, నన్నం శ్రీనివాసులు, నెల్లిపూడి సుధాకర్, అబ్దు వెంకట రమణయ్య, కాకు మల్లికార్జున, బాపూజీ, భాస్కర్, బి. వెంకటేశ్వర్లు, మమతా రెడ్డి, ఉమర్, చిన్న, కుమార్, రబ్బానీ, కబీర్, పామూరు మల్లికార్జున రెడ్డి, పాలేటి శివ, చెముడుగుంట శ్రీకేశవులు, భాస్కర్, మల్లికార్జున్ రెడ్డి, సుబ్బా రెడ్డి, గోపాల్ రెడ్డి, విజయ్ మోహన్ రెడ్డి, మురళి మోహన్ రెడ్డి, నరసింహ రెడ్డి, శివ, వెంకటేశ్వర్లు రెడ్డి, కిష్టయ్య, జయపాల్, వెంకట సుబ్బా రెడ్డి, సురేష్, కాలయ్య, గంటా ప్రసాద్, కొండా రెడ్డి, వెంకట రమణయ్య, గజ్జల శీనయ్య, సుదేష్ రెడ్డి, నప్పారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ముని కుమార్ రెడ్డి, దిలీప్, వాసు, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

## జిల్లాలోను, నెల్లూరు పట్టణంలోనూ ఫోటో పోటీగా విగ్రహాలు ఏర్పాటు

## విగ్రహాల వద్ద రాజకీయ నాయకులు ప్రత్యేక పూజలు

## రాజకీయ నాయకులకు స్వాగతం పలికిన వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 46 మండలాల్లో, నెల్లూరు పట్టణంలో అంగరంగ వైభవంగా శనివారం వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని ప్రతి వీధిలో పోటాపోటీన వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద భారీ ఎత్తున విద్యుత్తు లైట్లతో డెకరేషన్ చేశారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద పెట్టిన వినాయక విగ్రహం వద్ద నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి కొవ్వూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేగాక వివిధ చోట్ల పెట్టిన విగ్రహాల వద్ద రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ గిరిధర్ రెడ్డి వీరు కాక మరి కొంతమంది రాజకీయ నాయకులు విగ్రహాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. ఆనంద ఉత్సవాలతో పిల్లలు కేరింతలు పెట్టారు. అంతేగాక పట్టణంలోని జనాలంతా బజార్ సెంటర్లకు వచ్చి వినాయకులను, పత్రిని కొని వారి ఇళ్లల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కొన్ని విగ్రహాల వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సంవత్సరం పట్టణంలో లంబోధి నగర్లో ఏర్పాటు చేసిన వినాయకుడు పట్టణ ప్రజలకు ఆకర్షితు లయ్యారు. కొన్ని విగ్రహాలకు తొమ్మిది రోజులు పూజలు నిర్వహిస్తుండగా మరికొన్ని విగ్రహాలు శనివారం సాయంత్రం నిమజ్జనం చేయడం జరిగింది. ఈ నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి చర్యలు చేపట్టారు. శనివారం పట్టణమంతా ఒక్కసారిగా ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటికి రావడంతో, విగ్రహాల దగ్గర, వినాయక పత్రి అమ్మే దగ్గర జనాలు గుమ్మి కూటంతో ట్రాఫిక్ అంతరాయం జరిగింది. దీన్ని నియంతించలేక ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులకు గురయ్యారు.

# యుటిఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభించిన జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 8)**

యుటిఎఫ్ పొదిలి డివిజన్ జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన డివిజన్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. పొదిలి, కొనకానమెట్ల, మరిపూడి మండలాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు యుటిఎఫ్ స్వర్ణోత్సవ సందర్భంగా వివిధ విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించారు. పై కార్యక్రమంలో జిల్లా క్రీడల పోటీల కన్వీనర్ షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, విద్యారంగ పరిరక్షిణకుఎల్లవేళలా యుటిఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెన్షనర్స్ నాయకులు వీరారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆటల పోటీలు జరపడం చాలా ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.బుజ్జిబాబు , మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, పాలడుగు వెంకటేశ్వర్లు, కే నాసర్ మహమ్మద్ ,ఎస్ కామేశ్వరరావు, సిహెచ్ లింగయ్య, సిహెచ్ కోటేశ్వరరావు ఆటల పోటీలు నిర్వహణ, ప్రసాద్ పిడి, పొదిలి గవర్నమెంట్ హై స్కూల్, మరియు ఓడి షకిల, పిడి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ పొదిలి వారు నిర్వహించినారు సీనియర్ నాయకులు పి శ్రీనివాసులు రెడ్డి, బాలకాశిరెడ్డి, వెన్నెల మల్లికార్జున రావు హరిబాబు నా తాళ్లూరు నరసింహారావు కాసు తిరుపతి రెడ్డి సంజీవరావు డిడి ప్రసాద్ ఎం రామారావు బి శ్రీనివాస్ రెడ్డి, డి నారాయణ రెడ్డి,గోనే శ్రీనివాసులు, గాలి ముట్టి రమేష్ ,కాట్రగడ్డ సుబ్బారావు, దాసు వెంకట్రావు, తేజవతి, ఆశాలత జమీల, అపరంజి పి.విజయలక్ష్మి, వై ఎస్ ఎన్ జ్యోతి, షమీం, రాధ రవణమ్మ, ఏ మాధవి, దొంతు నాగలక్ష్మి, మహబూబ్ జానీ,పి.లక్ష్మి, జి.విజయలక్ష్మి, హేమలత, మొదలుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆటల పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు.

## డ్రైనేజీ కాలువలపై నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 8)**

కనిగిరి మున్సిపాలిటీలో డ్రైనేజ్ కాలువలపై అక్రమ నిర్మాణలు చేపట్టినట్లయితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని చెప్పులు బజార్ ఓ వి రోడ్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఫిర్యాదు మేరకు ఆయన పర్యటించారు. డ్రైనేజ్ కాలువల్లో ఉన్న చెత్తాచెదారం మరియు పూడితను మున్సిపల్ కార్మికులచే తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో సైడ్ కాలువలు పై అక్రమ నిర్మాణాలు చేపడితే నిర్మాణం చేపట్టిన యజమానికి ప్రభుత్వపరమైన కఠిన చర్యలో తప్పవని ఆయన హెచ్చరించారు .డ్రైనేజ్ కాలువల్లో ఉన్నటువంటి పూడితను ఎప్పటికప్పుడు తీసివేసి ప్రజలు మన్నలను పొందాలని మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటరీ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు ,రత్తయ్య, మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో దోమల నివారణ కోసం ఫాగింగ్




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 8)**

కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలతో తుమ్మగుంట పంచాయతీ పరిధిలోని తుమ్మగుంట, శ్రీరంగాపురం గ్రామాలలో దోమల నివారణకు శనివారం ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జున రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలకు అసౌకర్యం లేకుండా ఫాగింగ్ బ్లీచింగ్ శానిటేషన్ వంటి పనులు చేయడం వంటి కార్యక్రమాలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని ఆయన అన్నారు, ప్రజల ఆరోగ్య కోసం అన్ని చర్యలు ఎమ్మెల్యే ఉగ్ర తీసుకుంటున్నారని మల్లికార్జునరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల రత్నమ్మ ఓబులేష్ టిడిపి నాయకులు పాలడుగు నాగేశ్వరరావు, ఇండ్ల రామకృష్ణ, రవి,బాలయ్య, బత్తుల కొండయ్య, దేవండ్ల వెంకటేశ్వర్లు, యోగయ్య చిన్న ఏడుకొండలు, మాచిపోకు చిన్న, వేముల రాజకుమార్ ,వినోద్ ప్రసాద్ బాలయ్య, వెంకటేశ్వర్లు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న కంభం మాజీ ఎంపీటీసి కొత్తపల్లి వెంకటేశ్వర్లు



**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 8)**

కంభం, కందులాపురం కాలనీలోని మీనిగ చెన్నయ్య కుమారుడు మీనిగ గణేష్ 18వ పుట్టినరోజు వేడుకలో కంభం తెలుగుదేశం పార్టీ మాజీ ఎం పీ టీ సి కొత్తపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని 18పుట్టినరోజు జరుపుకుంటున్న మీనిగ గణేష్ని కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల వెంగయ్య, శ్రీను మేస్త్రి (రావిపాడు) బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నీలి ఆకాశం కోసం స్వచ్ఛమైన గాలి దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నీలి ఆకాశం కోసం స్వచ్ఛమైన గాలి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం 8 గంటలకు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. తరువాత, చర్చి మధ్యలో ఒక ఊచకోత జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణపై నగర ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీన క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూ స్కైస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.గాలిలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఒంగోలు నగరపాలక సంస్థ పేవ్‌మెంట్ల వద్ద బ్రషింగ్ చేయడం, పార్కులను అభివృద్ధి చేయడం, రోడ్లను నిరంతరం శుభ్రం చేయడం ద్వారా గాలిలో కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలియజేసారు. పర్యావరణ అనుకూల జీవనశైలి ద్వారా వాయు కాలుష్యాన్ని నివారించవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఏఈ భాస్కర్ వర్మ మాట్లాడుతూ ఒంగోలు పారిశ్రామిక నగరం కాదు కాబట్టి మనకు రోడ్లపై దుమ్ము ద్వారా, ఇంటి నిర్మాణ పనుల ద్వారా, వాహనాల ద్వారా గాలి ఎక్కువగా కలుషితం అవుతుందని తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా మన నగరం ఎయిర్ స్టాండర్డ్స్‌ను అందుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏఈ భాస్కర్‌వర్మ, ఎంహెచ్ఓ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య, మేనేజర్ శ్రీహరి, నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదే

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 8)**



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మద్దతు మరువలేనిదని, వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తానే తీసుకుంటానని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఆదివారం గిద్దలూరు పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో రాచర్ల, కొమరోలు, గిద్దలూరు మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మేళాతాళాలతో, పూలమాలలు ,శాలువాలతో ఘణంగా స్వాగతం పలికారు. ఈ సమావేశంలో చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని అలరించింది. అనంతరం ఆత్మీయ సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులను నట్టేట ముంచారని, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు. విద్యా విలీనం పేరుతో గ్రామాల్లోని చిన్నారులకు విద్యను దూరం చేశారని, కరోనా సమయంలో ఉపాధ్యాయులను ప్రభుత్వ మద్యం షాపుల వద్ద నియమించి వారిని అగౌరవ పరిచారని, వైసీపీ పాలకుల అరాచక పాలనకు విసుగెత్తిన ప్రభుత్వ ఉద్యోగులు సంఘటీతంగా పోరాడి 2024 ఎన్నికల్లో వైసీపీ పాలకులను ఇంటికి సాగనంపారని, రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ఎన్డీయే కూటమి విజయంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అని, వారందరికీ మద్దతు మరువలేనిదని ఎన్డీయే కూటమి గెలుపు వారందరికీ అంకితం అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గత పాలనలో జరిగిన నష్టాలను అధిగమిస్తామని, విద్యారంగాన్ని ముందంజలో నడిపేందుకు కృషి చేస్తామన్నారు. సభ అనంతరం ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ రెడ్డికి ప్రభుత్వ మూడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జెడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి గారు, మండల అధ్యక్షులు కటికే యోగానంద్, మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, మండల ఎం.ఈ.ఓలు, ఎన్డీయే కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు

**(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, సెప్టెంబర్ 8)**

మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయ నందు 2025-26 వ విద్యాసంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 6వ వతరగతి లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేసారు. జవహర్ నవోదయ విద్యాలయ కృష్ణాపురంలో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ క్రింది అర్హతలు కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తులు పంపవచ్చు. అబ్బాయి లేదా అమ్మాయి 01-05-2013,31-07-2015వ తేదీల మధ్య పుట్టి ఉండాలి. ప్రభుత్వ పాఠశాలలో గానీ లేదా ప్రభుత్వం చేత గుర్తించబడిన పాఠశాలలో చదివి ఉండవలెను. దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ ద్వారా స్వీకరించబడును. ఒక వేళ ఆన్ లైన్ లో పంపుటకు వీలు కానియెడల విద్యాలయంలో సమర్పించవచ్చును. దరఖాస్తులు పంపుటకు ఎలాంటి రుసుము లేదు. దరఖాస్తులు స్వీకరణకు చివరితేదీ 16సెప్టెంబర్ 2024. భారత ప్రభుత్వ నియమ నిబంధనలనుగుణంగా యస్.సి.యస్.టీ . ఓ .బి.సి వర్గాలకు సీట్లు కేటాయించబడును. ఆరవ తరగతిలో ప్రవేశ మునకు అర్హత లభించినచో ప్రభుత్వంచే ధృవీకరించిన జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్) ను విద్యాలయ కార్యాలయంలో తప్పక సమర్పించవలెను. ప్రవేశ పరీక్ష తేదీ : 18- జనవరి 2025. ఎలాంటి సందేహాలకైన విద్యాలయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

ఒంగోలు నగరంలోని 27వ డివిజన్ జయరాం థియేటర్ వద్ద ఉన్న వినాయకుని దేవస్థానం నందు సొల్లేటి అల్లూరయ్య ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సతీమణి నాగసత్యలతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, శ్రీపతి పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు పొంగూరు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్





### ఇందిరా నాయక్ నగర్‌లో వరద ముంపులో ఉన్న ప్రాంతాలు పరిశీలించిన మంత్రులు
### ఆహారం పంపిణీ, తాగు నీటి సరఫరా పై బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి
### మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ





(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 8)
సింగ్ నగర్ చుట్టుపక్కల బుడమేరు వరద క్రమంగా తగ్గుతుంది. బుడ మేరు వరదకు శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్ నిర్మించే ప్రతిపాదన చేస్తున్నామని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి పెట్టామన్నారు. ఇరిగేషన్ కాలువలు ఆక్రమణల వల్ల ఇంత పెద్ద వరద వచ్చిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరద ఎక్కువగా ఉందన్నారు. ఇందిరా నగర్,పాత ఆర్.ఆర్.పేట,కొత్త ఆర్.ఆర్.పేట, పాయకాపురం,సింగ్ నగర్ లో బాధితుల కంటే 5 రెట్లు ఎక్కువ ఆహార పొట్లాలు పంపిణీ చేయాలని సీఎం ఆదేశించినట్లు పేర్కొన్నారు. వరద తగ్గుతుందా లేదా అనే భయంతో కొంతమంది అవసరం లేకున్నా ఎక్కువ ప్యాకెట్లు తీసుకెళ్తున్నారన్నారు. బుడ మేరు గండ్లు పూడ్చడంతో మళ్ళీ వరద నగరంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. నీరు తగ్గగానే పారిశుధ్య పనులు వేగవంతం చేస్తామన్నారు. వర్షంలో కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగంగా జరుగుతున్నామన్నారు. ఈరోజు ఉదయానికి అడుగున్నర మేర తగ్గిందన్నారు. రేపు ఉదయానికి పూర్తిగా వరద నీరు వెళ్లిపోతుంది. ఫైరింజన్లతో బురద ను తొలగించి, శానిటేషన్, క్లోరినేషన్ చేస్తాం. వరద నీరు బయటకి వెళ్లిన 12 గంటల్లో ఆ ఇంటిని పూర్తిగా శుభ్రం చేస్తాం. 12లక్షల ఆహారం ప్యాకెట్ లు మొదల్లో పంపాం. ఇప్పుడు నాలుగు లక్షల ప్యాకెట్ లు పంపుతున్నాం. లోపల ఉన్న వరద బాధితులకు కూడా అన్నీ అందేలా చూశాం. బుడమేరు కు పడిన గండ్లు పూర్తిగా గా పూడ్చివేశారు. ఇంకా కట్ట ఎత్తు పెంచాలని నిర్ణయించి పనులు చేపట్టారు. బుడమేరు వరద నుంచి శాశ్వతంగా ప్రజలకు రక్షణ ఇచ్చే విధంగా కట్ట ఉండాలని చంద్రబాబు ఆదేశించారన్నారు.

---

## వరద ప్రాంతాలలో పూర్తిస్థాయి
### పారిశుద్ధ్య నిర్వహణ పనులు
### కమిషనర్ సూర్యతేజ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
వరద ముంపుకు గురైన విజయవాడను పూర్వస్థితికి తెచ్చేందుకు ప్రత్యేక కార్మిక బృందాలతో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను వేగవంతం చేస్తున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు విజయవాడలోని 61 వ డివిజను శారదా స్కూల్ ప్రాంతం, శాంతి నగర్, ప్రశాంతి నగర్, వాంబే కాలనీ హెచ్ బ్లాక్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ నేతృత్వంలో ఆదివారం కొనసాగించారు. డివిజన్ పరిధిలో కేటాయించిన అన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

## అవాంఛనీయ ఘటనలు జరిగితే సహించం
### సిఐ భీమా నాయక్





(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 8)
పామూరు పట్టణంలోని జరగబోయే గణేష్ నిమజ్జనానికి ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఆదివారం గణేష్ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారికి నిమర్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు చిన్నపిల్లలు,వృద్ధులు నిమర్జనం జరిగే చెరువు వద్దకు వెళ్లొద్దని ఆయన అన్నారు పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రాజేష్, పోలీస్ శాఖ వినాయక విగ్రహాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పంపే ఆహారం నాణ్యత అవసరం
### కలెక్టర్ తమీమ్ అన్సారియా









(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 8)
వరద ప్రభావిత ప్రజలకు పంపించే భోజన విషయంలో నాణ్యత అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. విజయవాడ పంపించడం కోసం ఆహారాన్ని తయారు చేస్తున్న ఏ1 కన్వెన్షన్ హాలు, ఆర్యభవన్ లను ఆదివారం ఆమె సందర్శించారు. ఆహారం తయారు చేస్తున్న ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను కలెక్టర్ ప్రత్యేకంగా రుచి చూచి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం





చేశారు. ఆదివారం కూడా జిల్లా నుంచి 1,30,000 ఆహార ప్యాకెట్లను పంపించేలా చర్యలు తీసుకున్నట్లు ఆహార పంపిణీ పర్యవేక్షణ బాధ్యులైన పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ కలెక్టరుకు వివరించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కోసం పులిహోర, వెజిటబుల్ బిర్యాని ప్యాకెట్లను, తాగునీటి బాటిళ్ళను పంపుతున్నట్లు చెప్పారు ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

---

## టిడిపి హయాంలో పార్కులకు మహర్దశ
### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
ఎన్డీఏ తో కూడిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పార్కులకు మహర్దశ పట్టిందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం నెల్లూరు రూలర్ లోనే 29వ డివిజన్లో గాంధీనగర్ నందు పురాతనమైన పార్క్ పనులకు ఆదివారం ఉదయం శంకుస్థాపన



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గాంధీ నగర్ లో పార్క్ ఎంతో పురాతనమైనదని దీన్ని అభివృద్ధి చేసేందుకు 20 లక్షల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. పార్క్ లో వాకింగ్ చేసేందుకు అనువుగా దారులు, పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు, పార్కులో కూర్చునేందుకు అనువైన బండలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనులను పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్ కు 45 రోజులు వ్యవధి ఇస్తున్నామని ఆ దినాల లోపల పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత తిరిగి ప్రారంభోత్సవ కార్యానికి రావడం జరుగుతుంద నీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏకి చెందిన బిజెపి, జనసేన నాయకులు, పార్కు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## 12న ఉలవపాడు మండల సిపిఎం మహాసభ




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 8)
మండల కేంద్రమైన ఉలవపాడులో సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఎస్డి గౌస్ బాష అధ్యక్షతనలో వరిగ చేను సంఘంలోని కొమరగిరి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీ నుండి ఉలవపాడు మండలంలో అన్ని శాఖల మహాసభలు ప్రారంభం కానున్నాయని, 12వ తేదీన ఉలవపాడులోని రెండు శాఖల మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడేళ్లుగా ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతాంగ సమస్యల పైన ఎలాంటి కృషి నిర్వహించామో సమీక్షించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని జీవీబీ కుమార్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఏ విధంగా స్పందించాలో మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు పార్టీ సభ్యులు సానుభూతిపరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ మండల కమిటీ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కే వెంకటేశ్వర్లు, ఏలూరి నాగార్జున, కే శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్‌లో ఘనంగా వినాయక చవితి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర మందిరం బాలాజీ నగర్ పాల బూతు సెంటర్ వినాయక చవితి సందర్భంగా పూలతో వినాయకుడు బొమ్మను అలంకరించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. దానికి సహకరించిన నా మిత్రులకు నా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న నా ఆప్యాయతలకు నమస్కరిస్తూ ఆదివారం నిర్వహించిన కార్యక్రమం విజయవంతమయ్యిందని, 15వ వార్డు ప్రజలందరినీ వేడుకుంటూ ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ గుడికి ఉభయ దాతలుగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనం చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు మీ అందరి కృషి ఎంతో ఉండబట్టి అందరి సహకారంతో వినాయక చవితి రోజున కార్యక్రమం సక్సెస్ చేయడం జరిగిందన్నారు. అందరికీ మరోసారి పాదాభివందనం చేస్తూ మీ కుటుంబ సభ్యులతో మీరందరూ చల్లగా ఉండాలని ప్రార్థిస్తూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## నీలంపాలెం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవతి జయంతి ఉత్సవాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)
శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి పోలేరమ్మ తల్లి నాగర్పమ్మ తల్లి పోతురాజు స్వాముల నీలం పాలెం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త నిత్య వినాయక విగ్రహ దాత మైల రవి వారి ధర్మపత్ని రవణమ్మ చేతుల మీదుగా వినాయక చవతి జయంతి ఉత్సవాల సందర్భంగా ఈరోజు తొలి పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దంపతులు మైల రవి రవణమ్మ కమిటీ సభ్యులు దేవరపల్లి రమణ వేలూరి శ్రీనివాసరావు ముత్తన పోతురాజు వేలూరి కళ్యాణ్ చక్రవర్తి అంక ప్రసాద్ నీలం కోటేశ్వరరావు అంబటి కొండయ్య వెంకటేశ్వర్లు వేల్చూరి నాగరాజు వేలూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి పోలేరమ్మ తల్లి నాగర్పమ్మ తల్లి పోతురాజుల స్వామి ఆలయ ధర్మకర్త మైలా రవి గత 15 సంవత్సరములుగా విగ్రహం దానం చేస్తున్నారు కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని వేమిరెడ్డి నివాసం టిడిపి కార్యకర్తలతో కోలాహాలంగా ఉంది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు విపిఆర్ నివాసానికి తరలి వస్తున్నారు. శాలువాలు పుష్ప గుచ్ఛాలతో సన్మానించి తమ అభిమానం చాటుకుంటున్నారు. ఇందుకూరుపేట మండల టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో చింతోపు సర్పంచ్ విజయ రాఘవ రెడ్డి, మాజీ సర్పంచ్ కె ఆర్ రెడ్డి తదితరులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## వేమిరెడ్డిని అభినందిస్తూ ముఖ్యమంత్రి లేఖ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 8)
నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి. ప్రశాంత్ రెడ్డిని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక లేఖ ద్వారా ఆదివారం అభినందించారు. ఇటీవల కాలంలో విజయవాడ మొత్తం వరదల కారణంగా అతలా కుతలమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఇప్పటికీ గురి అవుతున్నారు. దీనికి సంబంధించి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇరువురు రాష్ట్ర ముఖ్యమంత్రికి చెక్కు ద్వారా కోటి రూపాయలు విరాళం అందజేశారు. దీనికి అభినందిస్తూ ఆయన లేఖ రాశారు. ఇటువంటి ఆపద సమయంలో బాధితుల కోసం ఏకంగా తమ సొంత నిధులు కోటి రూపాయలు ఇవ్వటం అభినందనీయమన్నారు.

## ఆత్మీయ కలయిక

**18 సంవత్సరాల తర్వాత కలిసిన పదవ తరగతి బ్యాచ్**

**18 సంవత్సరాల తర్వాత ఆత్మీయ కలయిక పలకరింపు**



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 8)
ఒకరి చదువు పదిమందికి వెలుగు, పదిమంది చదువు కొన్ని వేల మందికి వెలుగు కాబట్టి ఏ రాష్ట్రంలోనైనా ఏ దేశంలోనైనా చదువుకు అంత ప్రాముఖ్యత ఉంది. తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సి పాలిటీలో ఉన్న వేమ హైస్కూల్ నందు 2006-2007 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు 18 సంవత్సరముల తర్వాత కలుసు కొని ఆప్యాయంగా పలకరించుకొని ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. జీవితంలో ఎంత ఎత్తు ఎదిగిన మనతో కూడా చదివిన మన స్నేహితులను, మన తోటి సహ విద్యార్థులను పలకరించుకోవడంలో ఉండే సంతోషం మరి దేనిలో ఉండదు. అలా ఆదివారం తోటి విద్యార్థులు అందరూ కలిసి ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా పలకరించుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వినాయక మండపానికి రూ.1,01,116 చందా ఇచ్చిన మాజీ సింగల్ విండో ఛైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 8)
పామూరు పట్టణంలోని కందుకూరు రోడ్డు వాటర్ ప్లాంట్ , భగత్ సింగ్ స్ట్రీట్ నందు గత ఎన్నో ఏళ్ల నుంచి వినాయకుడి బొమ్మను బహుకరణ చేస్తూ, ప్రతి సంవత్సరం మూడోరోజు సోమవారం అన్నదానంకు రూ.1,01,116లును మాదీ సింగిల్ విండో ఛైర్మన్ బోయల్ళ నారాయణరెడ్డి అందిస్తున్నారు. ఈ సందర్భంగా సిఎస్ పురం సింగిల్ విండో మాజీ చైర్మన్, టిడిపి మండల నాయకులు బోయల్ల నారాయణరెడ్డి వారి కుమారులు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ సాయికుమార్ రెడ్డి కలకాలం అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని మనసారా కోరుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపము కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం ఆహారం పంపిణీ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 8)
వరద ప్రభావిత ప్రజలకు అందించడం కోసం పంచాయతీరాజ్ విభాగం తరపున పదివేల పులిహోర ప్యాకెట్లు, తాగునీరు బాటిళ్ళను ఆదివారం కూడా ఒంగోలు నుంచి విజయవాడ పంపించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి తెలిపారు. తమ శాఖలోని ఉద్యోగుల సహకారంతోపాటు దాతలు ఇచ్చిన విరాళాలతో వీటిని అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఆహార ప్యాకెట్లతో వెళ్తున్న వాహనానికి ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా వీడ్కోలు పలికారు. ప్రకాశం జిల్లా నుండి పెద్ద ఎత్తున బాధితుల కోసం ఆహారం, నీరు అందించడంలో కలెక్టర్ చూపుతున్న చొరవ సర్వత్రా అభినందనీయం అన్నారు.




## నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

**గిద్దలూరు ఆర్టీసీ డిపో అభివృద్ధికి కృషి**

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 8)
గిద్దలూరు పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి 4 ఏ.పీ.ఎస్.ఆర్టీసీ నూతన బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి, ఆర్టీసీ బస్సును నడిపి బస్సులను నూతన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ 1977లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు నాలుగు నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగింది అన్నారు. గతంలో 84 బస్సులు ఉన్న గిద్దలూరు డిపోకు ప్రస్తుతం 73 బస్సులే ఉన్నాయని అన్నారు. గతంలో రాబడి జిల్లాలో రెండవ స్థానంలో ఉన్న గిద్దలూరు డిపో ప్రస్తుతం వెనకబడిందని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ నాయకులు, డిపో మేనేజర్ తో కలిసి గిద్దలూరు డిపోను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం గిద్దలూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ డిపో ఆవరణలో మొక్కను నాటారు. త్వరలోనే గిద్దలూరు ఏపిఎస్ ఆర్టీసీ డిపోను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల చంద్రశేఖర్, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు దోహదం

**ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 8)
సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు దోహదం చేస్తాయని గిద్దలూరు ఎమ్మెల్యే ఎం. అశోక్ రెడ్డి అన్నారు. పిడతల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణలో భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత అనే అంశం మీద వ్యాసరచన పోటీలలో గెలిచిన విజేతలకు ఆదివారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మెమోంటో, నగదు బహుమతి అందజేశారు. మొదటి బహుమతి బి.సునయన విశ్వ భారతి పాఠశాల, రెండో బహుమతి కె. యశ్వంత్ రెడ్డి గీతాంజలి పాఠశాల, మూడో బహుమతి కె నిహారిక వినూత్ని పాఠశాల, మూడో బహుమతి దీపిక అనుష, అలాగే ప్రభుత్వ పాఠశాలలోఎం ఖుషి,కె ష షబ్బు, మొదటి బహుమతి, రెండో బహుమతి, బాలికల ఉన్నత పాఠశాల గిద్దలూరు గెలుపొందారు. అలాగే జూనియర్ కళాశాలలో టి దీవెన సాహితీ కళాశాల, ఎం లక్ష్మి సాయి చైతన్య కళాశాల మొదటి బహుమతి, రెండో బహుమతి గెలుపొందారు. అలాగే కంటెస్టింగ్ కన్స్ లేషన్ బహుమతులుగా షేక్ ఆసఫ్ సాయి టెక్నో స్కూల్, షేక్ సల్మ అరుణోదయ స్కూల్ పి.మానస లక్ష్మి సూర్య విద్యా నికేతన్లు గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఉన్నత చదువుల పోటీ ప్రపంచంలో విద్యార్థులకు దేశభక్తి, సమాజం పట్ల బాధ్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలను విద్యార్థులకు తెలియచేసే కార్యక్రమాలు చేపట్టటం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమములో పిడతల ఫౌండేషన్ సిఇవో పిడతల రమేష్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణ్‌రెడ్డి, స్వరూపరెడ్డి, కొండారెడ్డి, రామిరెడ్డి, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యుడు బడకురవ పాండు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబులశెట్టి వారి వీధిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అన్నదానం ప్రారంభించిన యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి**









(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 8)
పట్టణంలోని ఓబులశెట్టివారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహానికి ఆదివారం నిమజ్జనం సందర్భంగా జిల్లా ముస్లిం మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రసూల్ మహమ్మద్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా వినాయక మండప కమిటి విగ్నేష్‌రెడ్డికి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కాటూరి వెంకట నారాయణ బాబు(పెదబాబు), మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, తానికొండ వెంకట్రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, యాసీన్, బండి నాగార్జున, ఎం సందీప్, బండి లక్ష్మి నారాయణ, ఎన్ ప్రసాద్, జి వెంకటేష్, లుక్కాని శ్రీను, అంకిత మోహనరావు, కెఎల్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## రూ.46,000 వేలు పలికిన వినాయక లడ్డు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 8)
పొదిలి పట్టణంలో వినాయక చవితి సందర్భంగా విశ్వనాథపురం బీ. సీ కాలనీలో నిర్వహించిన లడ్డు పాటలో శ్రావణి యూత్ ఫోర్స్ ఆధ్వర్యం వారు జాన హరికృష్ణ , నీలిశెట్టి సురేష్ బాబు పొదిలి పట్టణంలోనే ఇప్పటివరకు అత్యధికంగా పలికిన లడ్డూల్లో రూ.46,000 వేలకు పాట పాడారు. ఈ కార్యక్రమంలో శ్రావణి వెంకటేశ్వర్లు, బీసి కాలని శ్రావణి ఫోర్స్, జనసైనికులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు సిఐ భీమా నాయక్





(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 8)
పామూరు పట్టణంలో అంగరంగ వైభవంగా బుధవారం జరగబోయే గణేష్ నిమజ్జనానికి సీఐ భీమా నాయక్, ఈవో బ్రహ్మానంద రెడ్డి సూచనలతో దారిని క్లీన్ చేయించడం చుట్టూ ఉన్న చిల్ల కర్ర జెసిబి సహాయంతో తొలగించారు. ఇందులో ముఖ్యంగా లైటింగ్ భారీకేట్లు శానిటైజేషన్ మొదలగు పనులు పామూరు సిఐ, ఎస్ఐ, పంచాయతీ ఈవో పర్యవేక్షణలో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. కార్యక్రమంలో టిడిపి నాయకులు మెంట నరసింహ, పాలపర్తి రమణయ్య, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, పంచాయతీ అసిస్టెంట్ రత్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.


## పెద్ద ఇర్లపాడులో ఉచితంగా హొమియో మందులు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, సెప్టెంబర్ 8)
మండలంలోని పెదఇర్లపాడు దళిత కాలనీలో ఆదివారం ఉచితంగా హొమియో మందులను పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, హొమియో వైద్య విద్యార్థి ధ్యాన్ చంద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సీజన్లో వచ్చే చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాల రాకుండా ముందస్తుగా జాగ్రత్త కోసం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుత్ విద్యార్థి ఈ సీజన్‌లో జబ్బులు రావడానికి కారణం తెలిపారు. తొలకరి జల్లుల పడి, పరిసరాలు, మొత్తం అపరిశుభ్రంగా ఉండటమే కారణం అన్నారు. వర్షాలు పడి చెత్తాచెదారం రోడ్లమీద కొట్టుకు వచ్చి నీరు నిలబడి అక్కడ దోమలు ఈగలు లాంటివి తయారవుతున్నారు. కుట్టడం వలన వారం రోజుల నుండి పది రోజుల్లోపు జ్వరము, చలి, కీళ్ల నొప్పులు ఒళ్ళు నొప్పులు, శరీరం మొత్తం దద్దుర్లు వస్తాయన్నారు. కావున మందులు వాడటం కంటే ముందుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మందులను పెద్ద ఇర్లపాడులోని పాములవారి కాలనీ, దివాకరపురంలో కూడా పంపిణీ చేశారు. ఈ పంపిణి కార్యక్రమంలో కోటపాటి బ్రహ్మయ్య, శీలం సుదర్శనం, పోలినేని మాల్యాద్రి, దమ్ము వెంకటేశ్వర్లు, జీ ఏసుదాసు అత్యాల మోషే, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి పట్టణంలో వెలసిన వినాయక విగ్రహాలు ఇవే.....






(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 8)

పొదిలి పట్టణంలోని రాములవారి గుడి వద్ద, ఆటో నగర్, అమ్మవారిశాల, దర్శి రోడ్డులో గల ఆర్టీసి కాంప్లెక్స్, గుద్దేటివారి వీధి, ఎంఆర్ఓ ఆఫీసు వీధి, హరికృష్ణ థియేటర్ వద్ద, తదితర ప్రాంతాల్లో వినాయక చవితి పర్వదినం సందర్భంగా వెలసిన వినాయక ప్రతిమలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్వామి వారు భక్తుల నుంచి విశేషపూజలు అందుకున్నారు. ప్రతి విగ్రహం వద్ద మండప కమిటీ విశేషంగా అన్నదానాలు నిర్వహించారు.




## వరద బాధితులకు సహాయం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 8)

పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద ముంపుకు భారీగా నష్టపోయిన ప్రాంతాల్లోని వాంబే కాలనీ, సింగ్ నగర్‌లో ఆదివారం దుప్పట్లు, చీరలు, శాలువాలు, చిన్న పిల్లలకి బిస్కెట్లు అందజేశారు. ఈ సహాయ కార్యక్రమాల్లో ఓల్డ్ యూనియన్ ప్రెసిడెంట్ రావూరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాయల్, యూనియన్ సభ్యులు గుంటూరు శ్రీనివాసులు, పి మల్లికార్జునరావు, ఈదుముడి కృష్ణా, సిహెచ్ శ్రీను, వై బాల ప్రసాదు, బి వెంకటేశ్వర్లు, రావూరి శ్రీధర్, వి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల దంపతులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)

వినాయక చవితి పండగ సందర్భంగా ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు, 38వ డివిజన్ లోని శ్రీనివాస్ కాలనీ నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు వద్ద ప్రత్యేక పూజలు చేసి, అనంతరం తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే దంపతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణనాథుడు ప్రజలకు సుఖశాంతులను అందించాలని, విఘ్నాలకు అధిపతి ప్రజలందరినీ విఘ్నాలను అధిగమించే శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. సిద్ధి వినాయకుని ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, ఒంగోలు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న శ్రీ హర్షిని

### విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ గోరంట్ల రవి కుమార్‌ను అభినందించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)

వాయుగుండం ప్రభావంతో విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి.వరద నీరు పోటెత్తడంతో విజయవాడలోని పలు ప్రాంతాల్లో సాయం కోసం ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వరద బాధితులకు సాయం అందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఒంగోలులోని శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ స్పందించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గోరంట్ల రవికుమార్ కలిశారు.వరద బాధితుల సహాయార్థం శ్రీ హర్షిణి విద్యాసంస్థల తరపున రూ.10 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించారు. వరద బాధితులకి సాయం అందించేందుకు ముందుకు వచ్చిన గోరంట్ల రవికుమార్ ను సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అభినందించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# దక్షిణ బజార్‌లో ఎమ్మెల్యే దామచర్ల పూజలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)

ఒంగోలు నగరంలో వినాయక చవితి సందర్భంగా కనుల పండుగ దక్షిణ బజార్‌లో ఏర్పాటుచేసిన 32 అడుగుల మట్టి విగ్రహం వద్ద పూజా కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొని పూజలు నిర్వహించారు. కొనిజేడు బస్టాండ్, కోర్ట్ సెంటర్లోని ఆంజనేయ గుడి వద్ద ఉన్న తిప్పరపల్లి రవితేజ వాళ్ళ మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడు, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా కుట్టు బోయిన యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడు, సమతా నగర్38వ డివిజన్ వద్ద 16 అడుగుల కొబ్బరికాయలతో ఏర్పాటు చేసిన వినాయకుడు, రంగు తోటలో 3116 వెండి, బంగారపు నాణేలతో ఏర్పాటు చేసిన వినాయకులు భక్తులకు కనువిందుగా కనిపిస్తున్నారు. ఈ భారీ విగ్రహాలను చూడడానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వినాయక స్వామిని దర్శనం చేసుకుంటున్నారు.





































